రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కడ్తాల్ టోల్‌ప్లాజాలో వాహనాల తనిఖీలు



పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్న డిసిపి నారాయణరెడ్డి, అడిషనల్ డిఎస్పీ రామ్‌కుమార్

**కడ్తాల్,మార్చి 20 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. కడ్తాల్ జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద చెక్‌పోస్టు వద్ద బుధవారం శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి, అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా 50 వేలకు మించిన నగదు గాని, లిక్కర్, గంజాయితో దొరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. కడ్తాల్ సిఐ శివప్రసాద్, ఆమనగల్ సిఐ ప్రమోద్, కడ్తాల్ ఎస్సై వరప్రసాద్, ఆమనగల్ ఎస్సై బలరామ్‌నాయక్, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త:** జిల్లాలో (ఎస్ఎస్‌సి) పది పరీక్షల నిర్వహణలో గత అనుభవాలను దృష్టిలోఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డిఆదేశించారు. బుదవారం నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రశ్నా పత్రాలతరలింపులో ఫోర్‌వీలర్(కారు) వాహనంలోనే పూర్తి పోలీసు బందోబస్తు ఏర్పాట్లతో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, పరీక్షలు పూర్తి అయినతరువాత హ్యాండ్ ఓవర్ చేసేవరకు పరీక్ష సెంటర్ విడిచి వెళ్ళరాదని చీఫ్ సూపరింటెండెంట్లు, తహసిల్దార్లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు.ఎస్‌హెచ్‌ఓ, సిట్టింగ్ స్క్వాడ్ డిపార్ట్‌మెంట్ అధికారుల సమన్వయంతో పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. డ్యూటిలో ఉండే ఎఎన్ఎంలు అంగన్‌వాడిసిబ్బంది ఎవరు కూడా మొబైల్‌ఫోన్లఉ వాడరాదని ఆదేశించారు. జిల్లా ఎస్పి కోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉండే 80 సెంటర్లలో చెక్‌చేయడంజరుగుతుందని పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, పూర్తి ఎస్కార్ట్‌తో పోలీస్‌స్టేషన్ నుంచి ప్రశ్నా పత్రాల తరలింపు జరుగుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకదేవి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



ఎస్పీ కోటిరెడ్డికి పుష్పగుచ్చం అందిస్తున్న కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు

## పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం కో ఆపరేటివ్ సొసైటీ కృషి

### జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

**వికారాబాద్ రూరల్,మార్చి 20, ప్రభాతవార్త :** పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం కో ఆపరేటివ్ సొసైటీ కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది మరణించినా, పదవీ విరమణ పొందిన, పోలీస్ సిబ్బంది పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్‌షిప్‌లు ఈ సొసైటీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా చేపట్టాల్సిన పనులను, సొసైటీ సభ్యులందరు కలిసి సమావేశమై నిర్ణయం తీసుకుని పనులు చేపట్టాలని సూచించారు. పోలీసుల సంక్షేమానికి తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

### కొత్తూర్ మండలం గూడూరు, మక్తగూడలో ఘటన

కొత్తూర్, మార్చి 20, ప్రభాతవార్త :కొత్తూర్‌మండల పరిధిలోని గూడూరు, మక్తగూడ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ఇద్దరు మృతి చెందారు. గ్రామ శివారులోని ఉప్పరోని కుంట చెరువలో చేపలు పట్టడానికి వెళ్లిన మక్తగూడ గ్రామానికి చెందిన ఎలుగని కిష్టయ్య(59), వడ్డే వెంకటయ్య(43) ఇద్దరు వ్యక్తులు చెరువులో పడి మృతి చెందారు. ఉదయం పశువులను మేపడానికి అటువైపుగా వెళ్లిన గ్రామస్థులు నీటిలో తేలుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను చెరువులో నుండి తీసి పోస్టుమార్టం కొరకు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉపాధిహామీ పనులలో కూలీల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతనిధి, మార్చి 20, ప్రభాతవార్త:** ఉపాధి హామి పనులలో కూలీల సంఖ్యను పెంచి గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారాజరిగే పనులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి,నారాయన్‌రెడ్డి అన్నారు. బుదవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూఎక్కడైతే తక్కువ శాతం ప నులు జరుగుచున్న గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్‌ను సమీకరించి 100 శాతం పనులుపూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లకు సంబందించి లేబర్ మోబిలైజేషన్‌కు సంబందించి పెండింగ్‌లో ఉన్నపనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 565 గ్రామ పంచాయతీలలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలనిఆదేశించారు. గ్రామంలో ముళ్ళ పొదలు క్లీయర్ చేయడం, రోడ్లకు సంబందించి భూమి చదును చేయడం గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినిపూర్తి చేసి పూర్తి అయిన వాటికి ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పరిదిలో పంచయతీ కార్య దర్శులను ఇన్‌వాల్వ్ చేసిగ్రామానికి ఉపయోగపడే పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారిజయసుధ, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషిచేయాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త:** మత్స్య సహకార సంఘం అభివృద్ధికి మరింత కృషిచేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సంఘ సభ్యులకు సూచించారు. పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా నీరటిఅమృతయ్య నూతనంగా ఎన్నికై సందర్బంగా సంఘ సభ్యులతో బుదవారం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సభ్యులు కృషిచేసి సంఘాన్ని లాభాల బాటలో నడిపేందుకు చొరవచూపాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన మత్స్య సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు, సభ్యులకు ఎమ్మెల్యే శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మాజీ సర్పంచ్ భీమయ్య, చందర్‌తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన మత్స్యకార సంఘం సభ్యులు

# కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ

### వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు
### సంబంధిత అధికారులతో సమావేశం.. ఏర్పాటుకు అవసరమైన చర్యలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయాల గురించి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులతో చర్చించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆమె కలెక్టర్ గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాలు గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. వైద్య కళాశాల ఆరోగ్య సంరక్షణ, ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆ తరువాత జిల్లా పరిధిలోని అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ భవన నిర్మాణాలను క్రిస్టినా చోంగ్తు, కలెక్టర్ గౌతమ్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలియ తిరిగి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. హాస్పిటల్ నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న వాటిని ఎప్పటి వరకు పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల వివరాలను సంబంధిత అధికారులు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు, పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అధికారులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన స్టడీస్ బృందం,పాల్గొన్న కలెక్టర్ గౌతమ్

## కలెక్టరేట్‌ను సందర్శించిన స్టడీస్ బృందం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను నేషనల్ డిఫెన్స్ కాలేజీ ఆఫ్ మినిస్ట్రీ, డిఫెన్స్ కోర్స్ ఆన్ నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 16మంది సభ్యుల బృందం సందర్శించింది. దీనికి ముందుగ బయోలాజికల్ ఇండస్ట్రీస్‌ని వారు సందర్శించారు. వారు కలె క్టరేట్‌ను సందర్శించటంతో కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. కలెక్టరేట్‌లో వారికి పరిపాలన, వివిధ శాఖల గురించి సభ్యులకు కలెక్టర్ వివరించారు.

## వాహన తనిఖీల్లో రూ.37 లక్షలు స్వాధీనం



శివారెడ్డిగూడలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త:** బుధవారం నిర్వహించిన వాహన తనిఖీలో రూ.37 లక్షలు స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా, శివారెడ్డిగూడలో ఘట్‌కేసర్ పోలీసులు విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు. ఐదు వాహనాల్లో ఏలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు సీజ్ చేశారు. దాసరి సికిందర్‌రెడ్డి వద్ద రూ.8 లక్షలు, చిల్కూరి శ్రీకాంత్‌రెడ్డి వద్ద రూ.8.30 లక్షలు, జె.నరేదర్ నుంచి రూ.7 లక్షలు, బొంగు వెంకటేశ్ వద్ద 7.20 లక్షలు, శ్రీకాంత్‌రెడ్డి నుంచి రూ.6.50లు స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవియెన్స్ కమిటీ సెల్ అధికారులకు అప్పగించినట్లు సీఐ సైదులు తెలిపారు. వాహన తనిఖీల్లో ఘట్‌కేసర్ ఎస్ఐలు శ్రీకాంత్, రామునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ సీటు గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తాం

### మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**శంషాబాద్, మార్చి20,ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లీమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానే శ్వర్ ముదిరాజ్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి మాజీ సిఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని విద్యాశాఖ మాజీ మంత్రి సబితారెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన శంషాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞా నేశ్వర్ ముదిరాజ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆరికెపూడి గాంధీ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎమ్మెల్సీ సురభి వానిదేవి దయా నంద్‌గుప్తా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గణేష్ గుప్తా తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్ల మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉందని నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గతంలో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచిన ఇద్దరు ఎంపిలు కూడా పార్టీకి ద్రోహం చేసి ఇతర పార్టీల్లో చేరారని వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అందరికీ సుపరి చితుడైన జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందని అన్నారు. పార్టీని ఆదరించి గెలిపించిన రంజిత్‌రెడ్డి పార్టీని విడిచిపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కొడి గంటి చంద్రారెడ్డి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్‌గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ డిసిసిబి డైరెక్టర్ బురకుంటసతీష్ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిజ్ అజయ్ తోకల మురళీకృష్ణ కొనమోల శ్రీనివాస్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి దేవరకొండ రమేష్‌యాదవ్ గుడాల కృష్ణగౌడ్ మంచర్ల శ్రీనివాస్ పోతుగంటి దయానంద్ కొత్త యాదగిరిరెడ్డి వట్టెల సతీష్‌యాదవ్ కటికల రాజ్‌కుమర్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి పాల్గొన్న ఎమ్మెలే లు, మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలు

## ఘనంగా శ్రీరామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు



విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి రాములు, ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్,మార్చి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండలమధ్య వెలసిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు కోర్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల సహకారంతో, నూతనంగా నిర్మాణం గావించుకున్న ఆలయంలో బుధవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, అగ్నిధ్యానం, యంత్రస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేకం,శివపార్వతులు సర్వసతిదేవి, శ్రీ చక్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు కల్వకుర్తి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీత, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, నాగర్‌కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, సుదిని పద్మారెడ్డి, రాంరెడ్డిలు పలు పీఠాధిపతులు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హనుమాస్‌పల్లిలో శ్రీ వీరాంజనేయస్వామి క్షేత్రంలో శ్రీరామ పట్టాభిషేకం, శివపార్వతులు సరస్వతి ఆలయాలు నిర్మాణం చేసి ఈ ప్రాంతంలో విద్యార్థులు అక్షరాభ్యాసం చేసేందుకు అవకాశాలు కల్పించిన గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి దంపతులను అభినందించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను లీలా లక్ష్మారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో విజ యభాస్కర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవిందర్, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, జోగు వీరయ్య, బిక్యనాయక్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్, ఆలయ అర్చకులు, గ్రామ భజన బృందం గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీతను సన్మానిస్తున్న లీలా లక్ష్మారెడ్డి దంపతులు

## దేవరయాంజాల్‌లో అక్రమ నిర్మాణాలను ఆపండి

**శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త**


దేవరయాంజాల్‌లోని ప్రభుత్వ దేవదాయ భూములు సర్వేనెంబరు 63లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు వెంటనే నిలిపివేసి తగు చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట మండల తహసీల్దార్ యాద గిరిరెడ్డికి తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పి.లక్ష్మినారాయణ ఫిర్యాదు చేశారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ యాద గిరిరెడ్డిని కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట మండలం తూం కుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో సర్వేనెంబరు 63లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటిని తొలగించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేసి కోరారు. అతిపెద్ద గోదాములు, ఫంక్షన్‌హాల్స్ నిర్మాణాలు జరుగుతున్నట్లు దీంతో ప్రభు త్వానికి ఆర్థికంగ నష్టం చేకూరుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ, దేవాదాయ భూములను కాపాడాలని అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన కోరారు. ఇటీవల తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని, అయినా నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని వెంటనే నిర్మాణపనులను అరికట్టాలని పి.లక్ష్మినారాయణ కోరారు. దీనికి తహసీల్దార్ యాదగిరిరెడ్డి స్పందించి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆయన తెలిపారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన దృశ్యం

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, మార్చి 20, ప్రభాతవార్త** ఇటీవల కాలంలో బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసి కేసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాజీ పోలీస్ ఉన్నతాధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బిఆర్ఎస్ఆర్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ టిఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించారు.



## మహిళామూర్తులకు సన్మానం అపూర్వ ఘట్టం

**రవీంద్రభారతి, మార్చి 20 ప్రభాతవార్త :** ప్రముఖ మహిళామూర్తులను సన్మానించుకోవడం మననిమనం గౌరవించుకోవడమేకాక ఇదొక అపూర్వఘట్టమని, మరచిపోలేని మధురానుభూతిని కలిగిస్తుందని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో అద్భుతంగా రాణిస్తూ అత్యున్నతశిఖరాలను చేరుకొంటున్నారనడానికి నిదర్శనం నేటి అవార్డు గ్రహీతలైన మహిళామూర్తులేనని స్పష్టం చేస్తూ మహిళలను గౌరవించుకొంటేనే దేశం సుభిక్షం, సర్వోన్నతంగా వెల్లివిరుస్తుందని పురస్కారగ్రహీతలను, నిర్వాహకులు బండారు సుబ్బారావు, ఆమనిలను ఎంతగానో అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ శాసనసభ తొలి సభాపతి ఛైర్మన్ సిరికొండ మధుసూదనాచారి, విశిష్ట అతిథులు కోలేటి దామోదర్, డా.మహ్మద్‌రఫీ, కుసుమభోగరాజు, మాజీ ఎమ్మెల్సీ సుధా కర్‌బాబు కలిసి దంపతులకు సేవాపురస్కారం ప్రదానంచేసి అభినందించారు.

## మండలాల్లో పర్యటించిన డిఆర్‌డిఒ సాంబశివరావు

**శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త** శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఒ సాంబశివరావు పర్యటించారు. బుధవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని నర్సరీని డిఆర్‌డిఓ సాంబశివరావు సందర్శించి మొక్కల పంపకం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మొక్కలకు వేసవితో నీరుపట్టాలను వాటిని పెంచటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో ఎంపిడిఓ మమతాబాయి, ఇసి సూర్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఎంఐ ట్యాంకులో కూలీలతో చేపట్టిన పనులను డిఆర్‌డిఓ సాంబశివరావు సందర్శించి పరిశీలించారు. దీనిలో ఇసి సూర్య, టిఎ ఖాదీర్, వెంకట్, సహాయకులు గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సరీని సందర్శించిన డిఆర్‌డిఓ సాంబశివరావు,పాల్గొన్న ఎంపిడిఓ మమతాబాయి, ఇసి ఇజిఎస్ సూర్య, సిబ్బంది

